పత్రికను చిన్న చూపు చూడడం చాలా శోచనీయమైన విషయం.

ఈ రోజుల్లో ఆత్మబలంతోపాటు ఆర్థిక బలం లేకపోతే పత్రికను నడపడం ఎవరెస్టు శిఖరం ఎక్కినంతపని అని మీకు తెలియంది కాదు.

♦ ♦ ♦ ♦

ఇన్నేళ్ళనుంచి ఎందరో వ్యాపార ప్రకటన కర్తలు, రచయితలు, పాఠకులు తమ పూర్తి సహకారాన్ని యివ్వడంచేతనే యీ పత్రికను నేను నడుపగలుగుతున్నా. కథలద్వారా పాఠకలోకానికి విజ్ఞానాన్ని, వినోదాన్ని అందజేయడమే యీ పత్రిక లక్ష్యం, లక్షణం అని మీకు సవినయంగా మనవి జేస్తున్నా.

'కథాంజలి' వెలుగునీడల్ని, కష్టసుఖాల్ని ఎన్నిటినో రుచిచూచిందని మీకు యింతకు ముందు మనవిచేశాను. ఇక ముందు కూడా వీటిని అధిగమించడంలో మీ ప్రాపు దానికి లభ్యం కావాలని నా కాంక్ష.

ఈ పత్రికకు సంపాదకుడయిన నేను ఒక నిమిత్తమాత్రుణ్ణి. మీరందరు నా అండగా ఉండబట్టి నేను యీ మహాయజ్ఞాన్ని నిర్వహించ గలుగుతున్నా.

'కథాంజలి' పుట్టినరోజు పండుగ శుభాసందర్భంలో హైందవమతానికి పవిత్రతను చేకూర్చిన 'సర్వేజనాః సుఖినోభవంతు' అన్న సుంగళ ప్రవచనాన్ని పఠిస్తూ-మీవద్ద సెలవు తీసుకుంటున్నా.

ఎ. ఎన్. రాఘవాచారి
సంపాదకుడు.

# - ప్రాయశ్చిత్తం -

* రచన: శ్రీ ఎస్, ఎ. రావు *

తలుపు తట్టిన శబ్దం చెవిన పడటంతో చదువుతున్న పుస్తకాన్ని చేతిలోనికి తీసుకుని వెళ్ళి గడియతీసింది లలిత. బజారుకని వెళ్ళిన తన తల్లి తిరిగివచ్చి వుంటుందని అనుకుంటూ. కాని తలుపు తెరవడంతో ఎదురుగ సాక్షాత్కరించింది. తన స్నేహితురాలు వనజ.

'ఓహో నువ్వా! రా వనజా!' అంది ప్రశాంతంగ తను ముందు లోపలికి దారితీస్తూ.

'ఏం లలితా! ఎవరికోసమై నిరీక్షిస్తున్నావా?' వుద్దేశపూర్వకంగ అడిగింది వనజ లోపలికి వెళ్తున్న లలితను అనునిరిస్తూ.

'బజారుకని వెళ్ళిన అమ్మ వచ్చిందేమోనని అనుకున్నాను.'

'ఇంకెవరి కోసమైన ఎదురు చూస్తున్నావేమో అని అనుకున్నాను.' అంది వనజ క్రీగంట చూస్తూ.

'ఎవరికోసమని ఎదురు చూడాలి? కళ్లు కాయలు కాచిపోవాలేమోగాని ప్రతిఫలం వుండదు.' అంది అర్థమయిన దానిలా.

'వేదాంతం లోనికి దిగావు. ప్రేమంటే అప్పుడే విరక్తి పుట్టిందా?' ఆమె మనోభిప్రాయాల్ని తెలుసుకోవాలని కుతూహలం కొద్ది అడిగింది.

కాని ఆమెనుండి ఏ సమాధానము రాలేదు. క్షణాలు మౌనంగా దొర్లాయి. ఆ కొద్ది క్షణాలు ఇద్దరిమధ్య నిశ్శబ్దం రాజ్యం చేసింది. లలిత మౌనాన్ని వీడకపోవడం గ్రహించి తిరిగి తనే అందుకుంది వనజ.

'ప్రకాశ్ ఏమంటున్నాడు? పరీక్షలయి పోయాయిగ! ఇక ఆలస్యం దేనికి?' అంది ఈసారి సూదిగ. లోపల ఆమె ఏదో రహస్యాన్ని బయటపెట్టాలనే ఆరాటం పీక్కుతింటుంది. కాని ఆ చెప్పేముందు లలిత వుద్దేశాన్ని తెలుసుకుని మెల్లిగ నచ్చచెప్పాలని చూస్తోంది వనజ.

క్షణ కాలంలో లలిత ముఖంమీద రంగులు మారసాగాయి. దాదాపు దుఃఖం పొంగుకొచ్చే గొంతుతో ఇలా

# ది వైశ్య బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు : అవెన్యూ రోడ్డు, బెంగుళూరు-2

ఛేర్‌మెన్ : - ఎం. ఆర్. ఆర్య, ఎం. ఐ. ఇ.

ఫిక్సెడ్ డిపాజిట్ల మీద హెచ్చు రేట్ల వడ్డీ ఇస్తున్నది.

91 రోజులు, ఆ పైన 6 నెలలలోపు డిపాజిట్లమీద సాలుకు 4½%
6 నెలలు, ఆ పైన 9 నెలలలోపు డిపాజిట్లమీద సాలుకు 5%
9 నెలలు, ఆ పైన 1 సంవత్సరములలోపు డిపాజిట్లమీద సాలుకు 5½%
1 సంవత్సరము, ఆపైన 2 సంవత్సరములలోపు డిపాజిట్లమీద సాలుకు 6%
2 సంవత్సరములు, ఆ పైన 3 సంవత్సములలోపు డిపాజిట్లమీద సాలుకు 6½%
3 సంవత్సరాల పైన 5 సంవత్సరాలవరకు డిపాజిట్లమీద సాలుకు 7%
5 సంవత్సరాలకుపైన 6 సంవత్సరాలవరకు డిపాజిట్లమీద సాలుకు 7¼%
6 సంవత్సరాలకు పైన .............. డిపాజిట్లమీద సాలుకు 7½%

ధర్మసంస్థల, మతసంస్థల, డిపాజిట్లమీద 1/2% అదనముగ వడ్డీ ఇవ్వబడును.

మద్రాసు బ్రాంచి : - 298-270 ఎన్. ఎస్. సి. బి. రోడు. ఫోన్ : 23595


అంది: 'వారం రోజులనుండి ప్రకాశ్ కన్పించడమే లేదు వనజా! పార్కుకికూడ రావడం మానివేశాడు. మొన్న ఎవరో చెబితే తెలిసింది-ఏదోవూరు వెళ్ళాడని. ఏం పని మీద వెళ్ళాడో, ఎప్పుడు తిరిగివస్తాడో నాతో మాట మాత్రమైన చెప్పలేదు. అతని కోసం రోజూ పార్కుకి వెళ్ళి, నిరుత్సాహంగ తిరుగు ముఖం పడుతున్నాను నా నిరీక్షణకు జాలిపడి చంద్రుడైన కాస్త ముందుగ దర్శనమిస్తున్నాడు గాని ప్రకాశ్ జాడమాత్రం కన్పించడంలేదు. నాతో చెప్పి వెళ్ళివుంటే నేను ఇంక బాధపడేదాన్ని కాదు.'

'నీతో ఎందుకు చెప్పి వెళ్తాడు? నీ అవసరం కూడ తీరిపోయిందిగ!' అంది అనాలోచితంగ వనజ.

లలిత అర్థం కానట్టు వనజకేసి చూస్తుండిపోయింది. ఆమె అలా అనడానికి కారణమేమిటో వూహించుకోలేక.

వనజ మాత్రం అయోమయావస్థలో పడింది. తను కిత్రం రోజు విన్న సంగతి లలితకు ఏ విధంగ నచ్చచెప్పాలో అర్థం కావటంలేదు. తను చెప్పబోయే విషయం విన్నాక లలిత ఎటువంటి దారుణానికి వుద్రిక్తురాలవుతుందోనని లోలోపల భయం పీడించ సాగింది. నిజాన్ని కప్పిపుచ్చి ఆమెను మభ్యపెట్టలేదు. ఎవరిమాట లక్ష్యపెట్టకుండ ఆమె ఇప్పటికే వెనుక ముందు ఆలోచించకుండ తొందరపడింది. తెల్లగా వున్నవని పాలే అని నమ్మింది. కాని పాలలో ఎన్నిపాళ్లు నీళ్లున్నాయో ఆమె గ్రహించలేదు. ఇప్పటికైన మంచి పోయిందిలేదు. లోకమంటే ఏమిటో ఆమె ఇప్పుడైన గ్రహించగలుగుతుందని ఆమెలో ఆశ జనించింది.

నేల చూపులు చూస్తూ మెల్లిగా అంది వనజ, 'మోసపోయావ్ లలిత! ప్రకాశ్ వేరొకర్ని వివాహం చేసుకోబోతున్నాడు.'

లలిత చెవులకు ఆ మాటలు పిడుగు పాటలా ధ్వనించాయి. అలా జరుగుతుందని తను కలలో కూడ అనుకోలేదు. నిశ్చేష్టురాలై వెనువెంటనే నోరు విప్పి ఏమీ మాట్లాడలేక పోయింది. ఒకవేళ వనజ తనను ఏడిపించ

డానికి అలా అన్నదేమోనని అనుమానం కలగడంతో వెంటనే తేరుకొని, 'నీవు చెప్పింది నిజమేనా వనజా? హాస్యానికి అనటం లేదు కదా? నిజం చెప్పు వనజా!' అంది నమ్మలేనట్టు బ్రతిమాలుతున్న ధోరణిలో.

'నేను చెప్పినవి అక్షరాలా నిజం లలిత! ప్రకాశ్ ఏదో వూరు వెళ్ళాడన్నావు కదా! ఆ వెళ్లడం పెళ్ళి చూపులకేనని తెలిసింది. పెళ్ళికూతురు వారు వీళ్లకంటె ఆస్తిలోను, అంతస్తులోను ఎక్కువేనట. కట్నం కూడ లక్షరూపాయలకు తక్కువేం కాదట. అటువంటి సంబంధాన్ని ఎంత తెలివి తక్కువ వాడైన వదులుకుంటాడా? ముహూర్తం కూడ వచ్చే నెలలోనే నిశ్చయమయిందని తెలిసింది. ఇప్పటికైన ప్రకాశ్ నిజ స్వరూపం తెలుసుకున్నావా లలితా? నీకు మొదటినుండి చెబుతునే వచ్చాను-ప్రకాశ్ వలలో పడవద్దని. నీలాంటి అమాయకున్ని ఎంతమందిని మోసం చేసాడో నీకు తెలీదు. నీకు కూడ అందరిలా ఈ దుర్గతి పడుతుందని నాకు ముందే తెలుసు. అందుకే నీవు చికాకు కనబరచిన నిన్ను హెచ్చరిస్తూనే వచ్చాను. తేనెలూలికి మాటలతో లాలించి స్వర్గం చూపిస్తానని చివరికి ఏ నుయ్యో, గొయ్యో చూపించి తప్పించుకోవడం అరితేరిన విద్యయిపోయింది. తలచింది జరిగిపోవడానికి చేతిలో డబ్బుంది. అతని మాయమాటలు నమ్మి ఎంతమంది తమ శీలాన్ని బలిచేసుకున్నారో? డబ్బుతో ఎంతమంది నోళ్లకు తాళాం వేసాడో? నిన్ను మనసారా ప్రేమించాడని, నమ్మి నిన్నే పెళ్లిచేసుకుంటాడని భ్రమపడ్డావు. కాని అతడుకాంక్షించింది కేవలం నీ శరీరాన్నని నీవు కనుక్కోలేకపోయావు. నీ విగ్రహశక్తి మీద నాకు సంపూర్ణ బిశ్వాసంవుంది లలిత! పొరపాటునైన నువ్వలా తొందరపడతావంటే నేను కలలో కూడ నమ్మను. నీ శీలాన్ని ఇంతవరకు కాపాడుతూవచ్చిన రక్షకుణ్ని మనం ప్రార్థించాలి. నీ సహోదరిగా భావించి నా ఒక్క సలహా మాత్రం పాటిస్తే నేను చాల సంతోషిస్తాను లలితా! జరిగిందేదో పీడకలగా భావించి అంతా మరచిపో, గతించినదానికి ఇప్పుడు చింతించి లాభంలేదు. పదే పదే ఆలోచిస్తూ నీ మనస్సుని మాత్రం పాడుచేసుకోవద్దు. మీ అమ్మ తన ఆశలన్ని నీ మీదే పెట్టుతుంది. తొందరపడి ప్రకాశ్‌తో లేనిపోని వాదనలు పెట్టుకుంటే అది అర ఢాకు-ముళు సామెతలా వర్తిస్తుంది.

వనజ చెబుతున్నది వింటుంటే ఆమె తల బరువెక్కసాగింది, హృదయంలో పెను తుఫాను వీచినంత పనయింది. చుక్కాని లేని నావలా ఆమె మనసు పరిపరి విధాల పరుగులెడుతుంది, ప్రతి ఫలంగ కళ్ళలో నీరు నిండుకున్నాయి. తన స్నేహితురాలి ఎదుట తన చేలతనాన్ని కనబరచనీయకూడదని పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని అతిప్రయత్నం మీద దిగమింగుకుంటుది.

ఏదో అనాలనుకుని నోరు తెరిచింది. కాని బయట నుండి తిరిగి తలుపు తడుతున్న ధ్వని వినిపించడంతో మౌనం దాల్చింది. కాని ఆమె అక్కడనుండి కదలలేదు. వనజ వెళ్ళి తలుపు తెరిచింది.

'ఎంత సేపయిందమ్మా వనజా నీవొచ్చి?' బజారు సంచితో లోపలికి అడుగిడుతూ అంది లలిత తల్లిసీతమ్మ

'ఇప్పుడే పిన్నిగారూ!'

'మీరిద్దరు మాట్లాడుతూ వుండండి. నేను కాఫీలు తీసుకవస్తాను.' అని లోపలికి వెళ్ళిపోయింది.

కాసేపు ఇద్దరు మూగభావంగ వుండిపోయారు. ఎవరికి ఏం మాట్లాడాలో తోచడంలేదు. మళ్లీ అదే విషయమై చర్చిస్తే సీతమ్మకు ఎక్కడ వినిపిస్తుందోననే భయంతో మానివేశారు. ఆ వున్న కాసేపు కాలేజి గొడవలమీదికి మల్లించి వేశారు సంభాషణంగా. కాఫీలు సేవించాక లలితతో చెప్పి, సీతమ్మవద్ద శెలవు తీసుకుని వనజ వెళ్ళిపోయింది. వెళ్ళేముందు సీతమ్మకు వినిపించనంత మెల్లిగా లలితను మరొకసారి దిగులుగ వుండవద్దని హెచ్చరించి మరీ వెళ్ళింది. వనజ వెళ్లిపోయాక సీతమ్మ వంటపనిలో నిమగ్నమయింది, అప్పటివరకు చదువుతున్న పుస్తకాన్ని అక్కడే వదిలేసి తన గదిలోనికి వెళ్లి మంచంమీద వాలిపోయింది లలిత. అంతవరకు అదుపులో పెట్టుకున్న దుఃఖం వరదలా పొంగి పొరిలింది. అశ్రుధారలు చెంపల మీదినుండి, చెవులక్రిందుగ వెచ్చగా జారిపోతున్నాయి చలనం కోల్పోయినదానిలా ఏదో ఆలోచిస్తూ దృష్టినంతా శూన్యానికి అర్పితం చేసింది. మనస్సు స్వాధీనం తప్పి గతస్మృతులను మననం చేసుకొనడంలో నిమగ్నమయింది.

తను ఇంటర్ పాసయి బి. ఏ. చదువుతున్న రోజులు. ఆ రోజు కాలేజి ఫంక్షన్‌లో పాటలు పోటీలు కూడ ఏర్పాటు చేసారు. తనకు ఇష్టం లేక పోయినా స్నేహితుల

ప్రోద్బలంమీద పాల్గొంది. కోకిలవలె తన శ్రావ్యమైన కంఠంతో మాధుర్యంగ పాడి మొదటి బహుమతిని సునాయాసంగ పొందగలిగింది. ఉపాధ్యాయులతో సహా అందరూ పరామర్శించారు. తన మీద అభిమానంవున్న కొంతమంది తనకు తగని బిరుదులేవో తగిలించారు. ఇంక కొందరు సినిమాల్లో వుంటే బాగుగ రాణిస్తావని సలహా లిచ్చారు. ఆ రోజున తను పొందిన ఆనందం అంత ఇంతని మాటలతో చెప్పనలవికాదు.

ఆ మరుసటిరోజు సాయంత్రం యథావిధిగ పార్కులో సిమెంట్ బెంచి మీద కూర్చుని ఏదో చదువుతూంది.

'ఎక్స్ క్యూస్ మి! తనను వుద్దేశించినట్టు దగ్గరలో ఎవరివో పరిచిత కంఠం విన్పించింది.

పుస్తకంలోనుండి చటుక్కున తలపైకెత్తి పక్కకు చూసింది. ఎదురుగ ఒక నవయువకుడు చిరునగవు చిందిస్తూ తనకు చేరువలో నిల్చున్నాడు. చిలిపిగా చూస్తున్న అతనికి కళ్ళు ఆమెను కదిలించి వేసినట్టయ్యాయి. ఆ విగ్రహాన్ని తను అంతకు క్రితం కాలేజిలో ఒకటికంటె ఎక్కువసార్లు చూసింది. ముఖపరిచయమైతే వుందిగాని అతనితో అంతకుముందు ఎప్పుడూ మాటాడలేదు. ట్లాడవలసిన అవశ్యకత ఏర్పడలేదు. అతని గూర్చి తెలిసిందలా అతను తనతోపాటు కాలేజిలో చదువుతున్న ఒక విద్యార్థి అని మాత్రమే. తను ఏమీ మాట్లాడకపోవడం చూసి తిరిగి అతనే మొదలుపెట్టాడు.

'నాగురించి పరిచయం చేసుకునేముందు మీకు నా కంగ్రాచ్యులేషన్ తెలుపుకుంటున్నాను. నన్ను మీరు బహుశ ఎరిగే వుండారు. నాపేరు ప్రకాశ్. మీరు చదువుతున్న కాలేజిలోనే బి. యస్ సి. ఫైనల్ కొనసాగిస్తున్నాను. ఈ విషయాలన్ని మీకు తెలిసినా తెలియకపోయినా నన్ను నేమ పరిచయం చేసుకోవడం మీ వంటి కళారాధకుల స్నేహం పొందాలనే. అలా అని మీరు నన్ను ఇంకోవిధంగ అర్థం చేసుకోవద్దు' అదే చిరునవ్వుతో ఠీవిగ నిల్చుని చెప్పాడు. కుడిచేతిలోవున్న ఏదో పుస్తకాన్ని ఎడమచేతికి తీసుకుంటూ. తను కూడ తననుగూర్చి పరిచయం చేసుకుంది.

అతను చాల గొప్పింటి బిడ్డని కాలేజిలో ఒకరిద్దరి వద్ద చూచాయగ వినింది ఎంతో చనువుకున్న వాడిలా అతనలా కల్పించుకుని మాట్లాడుకుంటే తనకు నోరు పెగలడం లేదు. అంతవరకు తను కూర్చుని అతనిని నిలబెట్టి మాట్లాడం గమనించి 'కూర్చుండి. నిలుచునే మాట్లేడేస్తున్నారు.' అంది మర్యాదకోసం తను లేచి నిల్చుని అంతకన్నా సంభాషణ ఎలా పొడిగించాలో తెలియక పూరుకుంది.

'ఒకరు కూర్చుని మరొకరు నిల్చోవడం అంత సభ్యతగ వుండదనుకుంటాను. మీరు అన్యథా భావించక పోతే ఇద్దరం కూర్చునే మాట్లాడుకుందాం. మీకేం అభ్యంతరం లేదుదుగా?' అని తన సమాధానం కోసం ఎదురు చూడసాగాడు.

అతని మాట ఎలా వున్నప్పటికి తన పరిస్థితిమాత్రం బోనులో చిక్కుకున్న ఎలుకలా వుంది. ఏమిటీ మనిషి అతి చనువు! అని లోలోపల చిరుకోపం తెచ్చుకుంది. కాని బయటికి ప్రకటించలేదు. పబ్లిక్ పార్కులో ఇలా పరాయి మగాడితో కూర్చోవడం తెలిసినవాళ్లు ఎవరైన చూస్తే! ఎన్నో రకాలుగ అనుకుంటారు.

'మీకంత ఇబ్బందిగా వుంటే నిల్చునే మాట్లాడుకుందాం' అన్నాడు నచ్చచెబుతున్న ధోరణిలో. చూచే వారికి ఇలా నిల్చుని మాట్లాడుకోవడం మరీ వింతగ కన్పిస్తుంది.

ధైర్యాన్నంతటిని కూడగట్టుకుని, 'ఫర్వా లేదు కూర్చోండి' అని తను బెంచికి ఓరగా కూర్చుంది. అతను కూడ ఒదిగే కూర్చున్నాడు.

'భలేవారండి. నిన్న అంతమంది తలకాయలముందు అంత ధైర్యంగ పాడి ఫస్ట్ ప్రైజ్ పొందారు! ఇప్పుడు మిమ్మల్ని చూస్తుంటే నిన్న స్టేజిమీద పాడింది మీరేనా అని ఆశ్చర్యమేస్తుంది. మన కాలేజిలో అంత మాధుర్యంగ పాడేవారు ఒకరున్నారని నిన్న మీ పాట వినేటంతవరకు తెలియలేదు. మళ్ళీ మళ్ళీ వినాలనేట్టుగ వుంది. నాకుకూడ సంగీతం అంటే ఎక్కువ పిచ్చి. కాని మీలా పాడలేనుసుమండీ! కాని మీలా పాడేవారు ఎవరైన వుంటే నన్ను నేనే మరిచిపోతాను.' సంభాషణ ఆపి పెదవులమీద చిరునవ్వు తొణికిసలాడించాడు.

అతని అందం, చూపే చనువు, మాటలలోవి చాతుర్యానికి తనెంత ఆకర్షింపబడింది. ఆ కాస్త వ్యవధిలో వసపోసిన పిట్టలా అతనే ఎక్కువ మాట్లాడాడు. తన కంఠం గురించి, క్రితం రోజు తను కాలేజిలో పాడిన పాట గురించి పదేపదే ప్రశంసించాడు. పార్కులో

లైట్లు వెలిగేవరకు తనకు టైము ఎంత అయింది తెలియ లేదు. చుట్టూ వున్న జనం పలుచబడిపోయారు.

లేచి నిల్చుని, 'వస్తానండి. ఇప్పటికే చాల ఆలస్య మయిపోయింది_అమ్మ నాకోసం ఎదురుచూస్తుంది.' అంది అతని సమాధానంకోసం ఎదురుచూస్తూ,

'నిన్న మీరు పాడిన పాట ఇంకా నా చెవుల్లో మారుమ్రోగుతునే వుంది. నిన్న కాలేజిలో అంతమంది మధ్య నేనుకూడ వచ్చి పరామర్శించాలనుకున్నాను. కాని చేయలేకపోయాను. వట్టి కంగ్రాచ్యులేషన్ తెలిపి నంతమాత్రాన నా మనసు సంతృప్తిపడదు. నా సంతో షానికి ప్రతిరూపంగ మీకీ చిన్న కానుక ఇవ్వదలిచాను. కాదనకుండ స్వీకరిస్తారనే ఆశతో తీసుకవచ్చాను. మీ గానాన్ని విలువకట్టే వస్తువు నాకేది దొరకలేదు. ఇది కేవలం నా తృప్తికోసం.' అని చేతిలోవున్న పుస్త కాన్ని తన చేతిలో వుంచాడు. చిరునవ్వుతోనే 'వస్తా' అని తనసమాధానంకోసం ఎదురుచూడక వెళ్ళిపోయాడు. వెళ్తూ వెళ్తూ తన మనసునికూడ దోచుకుపోయాడు. కను చూపు మరుగైనవరకు అతను వెళ్ళినవంక అలా చూస్తునే వుండిపోయింది. నడుస్తూ చేతిలోవున్న పుస్తకంకేసి చూసింది. 'సంగీతప్రియు' సువర్ణాక్షరాలతో చీకటిలో సహితం మెరుస్తున్న పేరు. తృప్తిగ నవ్వుకుంది తనలో.

ఆ రాత్రంత తనకు నిద్రపట్టలేదని బాగా గుర్తుంది. అలా విచిత్రంగ ప్రారంభమయింది. ప్రకాశ్‌తో పరి చయం_వీలు దొరికినపుడల్లా కాలేజిలో ఒకరినొకరు పర మార్శించుకోవడం, సాయంత్రాలు విధిగా పార్కులో కలుసుకోవడం, శలవు రోజుల్లో ఏ సినిమాకో కలిసి వెళ్ళడం వరకు జరిగాయి. కాలేజిలో అందరికి తమ ప్రేమ సంగతి బయటపడింది. ఆ విషయం తెలిసినవారి వద్దనుండి కాలేజిలో తనతో పరిచయమున్నవాళ్లు తనకు సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. ప్రకాశ్ వట్టి మోస గాడని, స్త్రీల జీవితాలతో చెలగాటాలాడటమే అతని ధ్యేయమని, అతని మాయమాటలు గుడ్డిగ నమ్మి తమ శీలాన్ని బలిచేసుకున్నవారు ఎందరో వున్నారని, ఇంకా ఏవేవో తను నమ్మలేని విషయాలనుకూడ బోధించేవారు. ఈ విషయమై తనతో చనువున్న కొద్దిమంది పనికట్టు కుని స్వయంగ ఇంటికికూడ వచ్చేవారు. తన అదృష్టాన్ని చూసి ఓర్వలేనివారంతా అలా పనికిమాలిన నీతులు చెబు తున్నారేమోనని అప్పట్లో అపోహపడింది. ముఖ్యంగ తన స్నేహితురాలు వనజ మాటి మాటికి హెచ్చరించేది, 'ఎలాగూ మనసిచ్చావు, కాస్త జాగ్రత్తగ ప్రవర్తించు. తొందరపాటుమాత్రం పడవద్దు' అని. ఆమాత్రం నాకు తెలియదా అన్నట్టుగ చూసి వూరుకునేది. వీళ్ళంతా తన విషయంలో అంతగా జోక్యం ఎందుకు కలుగజేసుకుంటు న్నారో అర్థం కావడంలేదు. విని విని వేసారిపోయింది. ఆ తరువాత ఎవరైన ఆ ప్రసంగం ఎత్తితే చికాకు కన బరిచి ఏదో మాటలమీద తప్పించుకునేది.

ప్రకాశ్ ఏమాత్రం అనుమానించదగ్గ మనిషిలా కని పించడంలేదు. వీళ్ళంతా నూరిపోసేదానికి ఆయన ప్రవర్త నకి విరుద్ధంగ వుంది. ఆ విషయమై ఆయనను చాలసార్లు అడిగి తన సందేహాన్ని నివృత్తిచేసుకోవాలనుకుంది. కాని చిరునవ్వు తాండవంచేసే అతని మొహాన్ని చూసేసరికి ఎక్కడి సందేహాలు అక్కడ పటాపంచలయిపోయేవి. పైగ అలా అడిగినందువలన తనను ఎక్కడ నిర్లక్ష్యం చేస్తాడోనని ఒకప్రక్క సతమతమయ్యేది. ఆ విషయాన్ని అలా తనలోనే దాచుకుంది గాని ముఖతః వెలువరిచి ఆయన వుద్దేశంమాత్రం తెలుసుకోవాలని ప్రయత్నం చేయలేదు. ప్రకాశ్ గురించి చెడుగ చెవులతో వినటమే తప్ప వాటికి నిదర్శనాలంటూ ఏవీ కన్పించలేదు. ఏ విషయం గురించి మాట్లాడిన నీవు లేకపోతే నేను లేను అనేట్టుగ మాట్లాడేవాడు. ఒకటి రెండుసార్లు తను అడుగకుండ పెళ్ళి ప్రస్తావన అతనే ఎత్తాడు. తనను ఎలాగైన పెళ్ళిచేసుకుంటానని, తనకోసం చివరకూ ఆస్తి నైన త్యజిస్తానని, భూమ్యాకాశాలు తారుమారైన తనను విడనాడనని ప్రతిజ్ఞలు పలికాడు. అటువంటప్పుడు ఏ స్త్రీకాని ఎలా నమ్మకుండ వుండగలుగుతుంది. లోకంలో అంతటి వుదార స్వభావులు వుండారా అని పొరబడిన తను ప్రకాశ్‌లో అంతటి నీచాతినీచమైన కోరిక దాగి వుందని లీలగానైన వూహించలేకపోయింది. ఈ నాటక మంత కేవలం తనను లోబరచుకోవడానికి వేసిన ఎత్తన్న మాట. ఏకాంతంగ కలుసుకొన్నప్పుడల్లా ప్రకాశ్ తనను బలవంతం చేశాడు. తనలో కోరికల్ని రెచ్చగొట్టడానికి ఎన్నో శృంగార చేష్టలు చేయబోయేవాడు, కాని తను

హద్దులుమీరి ఎప్పుడూ ప్రవర్తించలేదు. పరిస్థితులను అవగాహన చేసుకుని తెలివిగ తప్పించుకునేది. అలా అని ప్రకాశ్ మీద ద్వేషం, అసహ్యం మచ్చుకైన కలిగేవి కావు. మానవునిలో సహజంగ పడగలెత్తే వాంఛలని సరిపెట్టుకుంది. అవన్ని తలచుకునేసరికి నరాలన్ని ఒకసారిగ జివ్వుమని ఒణకసాగాయి, ఏ పూర్వపుణ్యఫలమో తనను కాపాడింది. తోటి విద్యార్థులు ఇచ్చిన సలహాలు, వనజ చేసిన హెచ్చరికలు బాగుగ పనిచేశాయి. వారందరికి తను ఎంతైన ఋణపడివుంది. అటువంటి సమయాల్లో, 'కీడెంచి మేలెంచమన్న లోకోక్తిని దృష్టిలో పెట్టుకుని కాస్త దూరంగ ఆలోచించింది. అతని వలలో పూర్తిగ చిక్కకోనందుకు ఆమె సంతోషించింది. వర్షించిన మేఘాల్లా ఆమె మనసు కాస్త తేలికపడినట్లయింది.

ఇలా అందరి వుసురుపోసుకుని తనుమాత్రం ఏం సుఖపడతాడు, అతని కల్లిబొల్లి మాటలు నమ్మి ఎంతోమంది మోసపోయారంటే ఆశ్చర్యపడవలసిన పనేంలేదు. అతని పాపానికి ప్రాయశ్చిత్తం ఈ జన్మలోనే కన్పిస్తుంది. తనవంటి అమాయకుల నోళ్ళనైతే మూయగలడు కాని కాటు వేయగల కాలాన్ని ఎదుర్కోవడం సాధ్యమా? 'ఇవన్ని చూస్తూ వూరుకుంటున్నావా భగవాన్!' అనుకుంది తనలో.

'లలిత! అన్నం వడ్డించేశాను రా,' తల్లి పిలుపు చెవిన పడటంతో ఆలోచన తరంగాలకు అంతరాయం తలిగి మామూలు ప్రపంచంలోకి వచ్చిపడింది.

'వద్దు' అందామనుకునే మానివేసి యాంత్రికంగ లేచి కళ్లు తుడుచుకుని వంట గది వైపు దారి తీసింది.

* * * *

'పెళ్లికూతురు నచ్చిందా?'

ఊహించని ప్రశ్న ఎదురుకావటంతో కాసేపు తత్తరపడిపోయాడు. వెంటనే తమాయించుకుని, 'నీవరకు వచ్చిందన్నమాట. క్షమించు లలిత! నీకు ముందుగ తెలియజేయనందుకు నన్ను ఈసరికి అపార్థం చేసుకునే వుంటాను. నిన్ను బాధపెట్టడం నా వుద్దేశంకాదు. ఈ విషయం నీకు నచ్చజెప్పి నిన్ను వూరడించేశక్తి నాకు లేదు. నీకు జరిగిన అన్యాయానికి విచారిస్తున్నాను. నేను ఈ నిర్ణయానికి ఎందుకు వచ్చానో వివరించలేను పరిస్థితుల ప్రభావానికి ఎదురు నిలువలేక లొంగిపోయాను. నీగురించి నాన్నగారితో అంతా చెప్పాను. కాని ఆయన ససేమిరా ఒప్పుకోలేదు. ఒకవేళ తొందరపడి నేను దేనికైన పూనుకుంటే ఆస్తిలో చిల్లిగవ్వకూడ ఇవ్వ నన్నారు. నేనుమాత్రం ఏంచేసేది? నేను బాధపడిం గాక నిన్నుకూడ బాధపెట్టవలసి వస్తుందని ఈ నిర్ణయానికి రాక తప్పలేదు.' అన్నాడు నచ్చచెబుతున్న ధోరణిలో.

ఆమెలో అంతవరకు తొంగిచూస్తున్న కోపం వుద్రేకం ప్రకాశ్ కట్టుకథలో మరీ రెచ్చిపోయి 'నమ్మించి గొంతులకోయటం, నీ నక్కజిత్తులతో అమాయకుల జీవితాల్ని నాశనం చెయ్యడం తెలుసుగాని ప్రేమించి ఆదరించడం నీలాంటి కసాయి వాడికే తెలుసు? నీ ఎత్తును అర్థంచేసుకోలేనంతటి మూర్ఖురాలి కాను. నీ నిజస్వరూపం తేట తెల్లమయింది. నీవు నిజం నన్ను మనస్ఫూర్తిగ ప్రేమించావా? లేదు. అంత పచ్చినటన. నీవు కోరింది కేవలం శరీరాన్ని. నీ వేడ చల్లార్చుకుని నాలో అగ్ని జ్వాలల్ని రేపాలని చూసావు నా రక్తమాంసాలను అపవిత్రం చేసి నన్ను జీవచ్ఛంలా వదిలివేయాలని చూసావు? కాని నీ పాచిక పారలేదు అదృష్టం కొద్ది నీ తేనె పూసిన కత్తికి నేను బలికా లేదు. ఇంకా ఎందుకీ కట్టుకథలు? ఏం సాధిద్దామని? అంది వూపిరి సలపనంత ఆవేశంగ, అప్రయత్నంగ ఆమె నయనాలు నిండుతున్నాయి.

కాని ప్రకాశ్ ఏమాత్రం చలించలేదు. తనమామూల ధోరణిలో తను మాట్లాడం మొదలుపెట్టాడు. 'ఏమిటి అర్థంలేని ప్రసంగం. నోటికి ఇష్టం వచ్చినట్టు వాగుత న్నావు. ఆ మాత్రం మాట్లాడం నాకు తెలుసు ఆడద నివి. నోటికి హద్దు పద్దు వుండాలి. మర్యాద నేర్చుకోడ కూడ మంచిది.' మెత్తగా ఆమె హృదయాన్ని గాయ పరిచేలా అన్నాడు కసికొద్ది.

'నేనా! ఆ నేర్చుకునే మర్యాదేదో మీబోటి అనుభవజ్ఞులవద్దే నేర్చుకోవాలి.' అంది ఎగతాళిగ.

ఆ మాటలతో ప్రకాశ్ మరీ రెచ్చిపోయాడు. ఆ నిలో ఓపిక, నిశ్చలత్వం నశించాయి. సహజంగ దు ణుడైన అతడు ఆమెను మాటలలోనే హింసించి జీ తాంతం కుమిలి కుమిలి ఏడ్చేలా చేయాలని తలపో

'అవును. నిన్ను మోసం చేసాను. ఏం చూసి నన్ను పెళ్లి చేసుకుని ఏడ్చేది. మంచి మర్యాద తెలియని నీలాంటి జంతువుల్ని ప్రేమించడం తప్పే! పెళ్లి చేసుకోకుండ బయటపడినందుకు సంతోషించాలి. నా ప్రక్కన పెళ్ళి పీట మీద కూర్చోవడానికి నీకెటువంటి అర్హత లేదు. చేసుకుంటే ఎవడో తలరూమాసినవాడే చేసుకోవాలి.' ఈ మాటలనే సరికి కాస్త తృప్తి కలిగినట్లు మౌనం వహించాడు.

అతని మాటలకు లలితలో ఎటువంటి మార్పు రాలేదు. నిశ్చలంగ నిలుచునే వుంది. అతని ఎదుట నిల్చుని మాట్లాడడానికే అసహ్యంగ తోచింది. 'నీమాటలతో నన్ను చిత్రవధ చేయాలని భ్రమపడుతున్నావు. ఇంతమంది జీవితాలతో చెలగాటమాడి నీవు ఏదో మహా సుఖపడి పోతానని కలలో కూడ అనుకోవద్దు. నమ్మక ద్రోహానికి తగినశిక్ష అనుభవిస్తావు. భగవంతుడనే వాడు ఒకడుంటే నీ పాపానికి ప్రాయశ్చిత్తం తప్పక కన్పిస్తుంది.' అతని సమాధానం కోసం ఎదురు చూడకుండ వెళ్లిపోయింది.

♦ ♦ ♦ ♦

'పాపానికి సరైన ప్రాయశ్చిత్తం జరిగింది. ఇంతమంది అమాయకుల జీవితాలతో చెలగాటమాడి తనేదో స్వర్గాన్నలంకరిస్తాననుకున్నాడు. కాని తన గోతిని తన చేతులతోనే తవ్వుకున్నాడు.'

స్నేహితురాలి రాకను కూడ గమనించలేనంతగ శూన్యంలోనికి చూస్తూ దేనికోసమో వెదుకుతున్న లలిత వనజ మాటలతో తృళ్ళిపడి తేరుకుంది.

(తరువాయి 93వ పేజీలో)

పంపులు MAHENDRA మోటారులు

మీరు ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు, మరియు మోటారులను అమర్చండి.

*

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు, మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు. మోనో బ్లాక్స్, అన్ని సైజులలోనూ లభించును.

*

వివరములకు

MAHENDRA ENGINEERING WORKS,
6/433, P. N. PALAYAM ROAD, PULIYAKULAM, COIMBATORE-18.

సాల సంగీత సారథి. హెచ్. ఎస్. వేణు ఛాయ. కదరవల్లి నాగేశ్వరరావు కళ. కె. యస్. రెడ్డి నృత్యాలు. రమేష్, వైకుంఠరామశర్మ సహకార దర్శకులుగావున్న యీ చిత్రానికి జానపద చిత్రదర్శకస్రష్ఠ శ్రీ బి. విఠలాచార్య దర్శకులు.

(18వ పేజీ తరుదాయి)

'ఏమిటి వనజా నీవంటున్నది. అసలేం జరిగింది?' ఆత్రుతగ అడిగిండి లలిత.

'రత్నరూపాయల కట్నం వస్తుందనే ఆశతో పెళ్ళికి వప్పుకున్నాడు. పిల్లకూడ అందంగానే వుంటుందట. ప్రకాశ్ చిరునవ్వు వెనుక స్వార్థం దాగివుందని నీవెల తెలుసుకోలేకపోయావో, ఆ ఆస్తి. అందం వెనుక మోసం వుందని గుర్తించుకోలేకపోయాడు. పాపం! ఆ పిల్లకు పుట్టుకనుండి మూర్ఛ వుందట. ఏమాత్రం వుద్రేకం కలిగిన తట్టుకోలేదట. పాపం! ప్రకాశ్ తొలిరాత్రే అనుభవించి వుంటాడు_తనుచేసిన పాపానికి ప్రతిఫలమంతా, ఎంతైన అగ్నిసాక్షిగ పెళ్ళాడిన భార్యను మరి ఏలుకోక తప్పుతుందా? తను చేసిన పాపాలకు తగినశిక్షే విధించాడు జీవితాంతరం అలా పశ్చాత్తాపంతో కుమిలి పోవలసిందే! అంతకు మించిన ప్రాయశ్చిత్తం ఇంకొకటి లేదు.'

'ఎంతటి విచిత్ర వ్యక్తివయ్యా! భగవాన్!' అని అనుకుంది లలిత మనసులో.



రాజేంద్ర ఆర్ట్స్

ప్రొడక్షన్సు'వారి

'విజయం మనదే'లో

శ్రీమతి బి. సరోజాదేవి.

Edited and Published by A. N. Ragavachar, No. 6-B Murugesamudali Street. Madras-1